నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

ఆదివారం 24 డిసెంబర్ 2023
SUNDAY, DECEMBER 24, 2023
HYDERABAD
పేజీలు : 8
PAGES



## పీవీ స్మరణలో..

మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు 19వ వర్ధంతిని పురస్కరించుకొని నెక్లెస్ రోడ్డులోని పీవీ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థులు, చిత్రంలో పీవీ కుమార్తె, ఎమ్మెల్సీ సురభి వాణీ దేవి తదితరులు.

8



5

## బాల గోదాదేవి

శనివారం హైటెక్స్‌లో జరిగిన సూపర్‌స్టార్ ఫ్యాషన్ వీక్‌లో గోదాదేవి వేషధారణతో అలరించిన ఓ చిన్నారి



## గోరే బిల్లీ.. కాలా చష్మా

నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో శనివారం తెలంగాణలో కెనైన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న పెట్ కార్నివాల్‌లో నల్లటి కళ్లద్దాలు ధరించి ఆకట్టుకున్న తెల్లపిల్లి

5

# సిటీలో సరి - బేసి!

- ట్రాఫిక్ నియంత్రణకు ఢిల్లీ తరహా ప్రయోగం
- పైలట్ ప్రాజెక్టుగా కొన్ని రూట్లలో అమలుకు ఆలోచన
- సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్న నగర పోలీసులు
- పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు వినియోగాన్ని పెంచే దిశగా చర్యలు

సిటీబ్యూరో, డిసెంబర్ 23 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు సరి-బేసి విధానాన్ని అమలు చేసే యోచనలో సిటీ పోలీసులున్నారు. కొన్ని రూట్లను ఎంచుకొని సాధ్యాసాధ్యాలు పరిశీలించాలనే ఆలోచనలో ఉన్నారు. శుక్రవారం హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ వార్షిక నివేదిక విడుదల సందర్భంగా పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ఈ విషయాన్ని ప్రస్తావించారు. దీంతో ఇప్పుడు సరి-బేసి విధానంపై నగర పోలీస్ వర్గాలలో చర్చ నడుస్తున్నది. ఢిల్లీలో వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు ఈ విధానాన్ని కొన్నాళ్లు అమలు చేశారు. కాలుష్యం తగ్గడంతో పాటు ట్రాఫిక్ కూడా తగ్గుముఖం పట్టింది. తాజాగా సీపీ నోట ఈ మాట రాగానే హైదరాబాద్‌లో ఈ అంశం హాట్ టాపిక్‌గా మారింది. కరోనా తరువాత వ్యక్తిగత వాహనాల వాడకం ఎక్కువ కావడంతో రోడ్లపై ట్రాఫిక్ పెరిగింది. దీనికి కారు పూలింగ్, పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు వినియోగం పెంచితే కొద్దిగా అడ్డుకట్ట వేసే అవకాశముంటుందని సీపీ ప్రస్తావించారు. గతంలో హైదరాబాద్‌లో తిరిగేందుకు ఆటోలకు పరిమితులతో కూడిన రిజిస్ట్రేషన్లు ఉండేవని, రవాణా శాఖతో సమన్వయం చేసుకుంటూ దీనిని కూడా పరిశీలించాల్సి ఉందన్నారు.



లక్డీకపూల్‌లో శనివారం రాత్రి ట్రాఫిక్‌లో చిక్కుకున్న అంబులెన్స్

### రోజుకు ఒక నెంబర్

సరి-బేసి విధానంలో వాహనం నెంబర్ ప్లేట్‌లోని చివరి అంకెలు సరి సంఖ్యలు ఉన్న వాహనాలు ఒక రోజు, బేసి సంఖ్యలు ఉన్న వాహనాలు మరొక రోజు రోడ్లపైకి అనుమతిస్తారు. అయితే ఇది హైదరాబాద్ మహానగరంలో సాధ్యమవుతుందా? అనేది ప్రశ్నార్థకంగా మారింది.



## ముక్కోటి దండాలు

ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని సీతాఫల్‌మండిలోని కల్యాణ వేంకటేశ్వరుని ఆలయం వద్ద ఉత్తర ద్వార దర్శనానికి బారులు తీరిన భక్తులు, (ఇన్‌సెట్‌లో) జియాగూడ వేంకటేశ్వర ఆలయంలో స్వామివారి ఊరేగింపు

4



అంకుర హాస్పిటల్‌లో అగ్నిప్రమాదం 8 చిన్నారులు, రోగులు సురక్షితం